నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
08.
nipuna
Every Wednesday Free Supplement
10 జనవరి 2024
పేజీలు 8

సైయద్నా ముఫద్దల్ సైఫుద్దీన్

సైఫుద్దీన్ దావూదీ బోరా కమ్యూనిటీకి అధిపతి. భారత పౌరుడైన డా. సైయద్నా ముఫద్దల్ సైఫుద్దీన్‌కు పాకిస్థాన్ అత్యున్నత పౌర పురస్కారం 'నిషాన్ ఏ పాకిస్థాన్' లభించింది. డిసెంబర్ 5న జరిగిన కార్యక్రమంలో పాకిస్థాన్ అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ ఈ పురస్కారాన్ని అందజేశారు. యూనివర్సిటీ ఆఫ్ కరాచీలో స్కూల్ ఆఫ్ లా ఏర్పాటుకు ఆయన ఎంతో కృషి చేశారు. భారత్‌లోని అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలకు ఆయన చాన్స్‌లర్‌గా వ్యవహరిస్తున్నారు.

క్రీడా అవార్డ్స్- 2023

- యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ జాతీయ క్రీడా అవార్డులను 2023, డిసెంబర్ 20న ప్రకటించింది. రాష్ట్రపతి భవన్‌లో జనవరి 9న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధించిన క్రీడాకారులకు, వారికి శిక్షణ ఇచ్చిన కోచ్‌లకు ఈ అవార్డులను అందిస్తున్నారు. గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ మేజర్ ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య అవార్డుల ఎంపికకు సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఏఎం ఖన్విల్కర్ నేతృత్వంలోని కమిటీని ఏర్పాటు చేశారు.
- ఈసారి జాతీయ క్రీడా అవార్డులు తెలుగు రాష్ట్రాలకు చెందిన నలుగురికి లభించింది. రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ (బ్యాడ్మింటన్, ఏపీ), అజయ్‌కుమార్ రెడ్డి (అంధుల క్రికెట్, ఏపీ), హుసాముద్దీన్ (బాక్సింగ్, తెలంగాణ), ఈషా సింగ్ (షూటింగ్, తెలంగాణ).

ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు

- దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు. ఈ అవార్డును ఇప్పటివరకు 58 మందికి ప్రదానం చేశారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జ్ఞాపకార్థం 1991-92లో ఈ పురస్కారాన్ని ప్రారంభించి, రాజీవ్ ఖేల్‌రత్న పేరుతో అందించేవారు. 2021 ఆగస్టు 6 నుంచి భారత హాకీ ప్లేయర్ మేజర్ ధ్యాన్‌చంద్ పేరుతో అందిస్తున్నారు. ఈ అవార్డు కింద రూ.25 లక్షల నగదుతో పాటు ప్రశంసా పత్రం, పతకం అందజేస్తారు. ఏదైనా సంవత్సరం ప్రదర్శనలు ఆశించిన విధంగా లేవని కమిటీ భావిస్తే ఆ సంవత్సరం పురస్కార ప్రదానం జరగదు.
- బ్యాడ్మింటన్ విభాగంలో గతంలో పుల్లెల గోపీచంద్ (2001), సైనా నెహ్వాల్ (2010), పీవీ సింధు (2016), ప్రమోద్ భగత్ (2021), కృష్ణ నాగర్ (2021), చిరాగ్ చంద్రశేఖర్ శెట్టి, రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ మొత్తం ఏడుగురు అందుకున్నారు.
- మహారాష్ట్రకు చెందిన చిరాగ్ శెట్టితో కలిసి సాత్విక్ సాయిరాజ్ గత ఐదేండ్లలో పలు అంతర్జాతీయ టోర్నీల్లో అద్భుత ప్రదర్శనలు చేసి పలు పతకాలు సాధించారు.

చిరాగ్ శెట్టి, సాత్విక్ సాయిరాజ్ జోడి సాధించిన పతకాలు

- స్విస్ ఓపెన్ సూపర్ 300
- ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000
- కొరియా ఓపెన్ సూపర్ 500
- చైనా మాస్టర్స్ ఓపెన్ సూపర్ 750
- ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750
- 2018 హైదరాబాద్ ఓపెన్ టైటిల్
- 2022 థామస్‌కప్‌లో స్వర్ణం
- 2022 టోక్యో ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రజతం
- 2018 కామన్వెల్త్ క్రీడల్లో రజతం
- 2022 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం
- 2022 హాంగ్జౌ ఆసియన్ క్రీడల్లో స్వర్ణం
- 2023 ఆసియన్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం

ద్రోణాచార్య అవార్డు

- అంతర్జాతీయ పోటీల్లో పతకాలు పొందే విధంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన వారికి ద్రోణాచార్య అవార్డులను అందజేస్తారు. ఈ అవార్డులను 1985లో భారత మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ఈ అవార్డు కింద రూ.15 లక్షల నగదు అందజేస్తారు. 1985లో తొలిసారిగా ఈ అవార్డులను ఓఎం నంబియార్,
- (అథ్లెటిక్స్), ఓం ప్రకాశ్ భరద్వాజ్ (బాక్సింగ్), బాలచందర్ భాస్కర్ భగవత్ (రెజ్లింగ్)లకు ఇచ్చారు.

2023 అవార్డు గ్రహీతలు

1) లలిత్ కుమార్ (రెజ్లింగ్)
2) ఆర్‌బీ రమేష్ (చెస్)
3) మహావీర్ ప్రసాద్ సైని (పారా అథ్లెట్)
4) శివేంద్ర సింగ్ (హాకీ)
5) గణేశ్ ప్రభాకర్ (మల్లఖంబ్)

ద్రోణాచార్య అవార్డు జీవితకాల పురస్కారం

1) జస్‌కీరత్ సింగ్ గ్రేవాల్ (గోల్ఫ్)
2) భాస్కరన్ (కబడ్డీ)
3) జయంత్ కుమార్ పుష్కిలాల్ (టేబుల్ టెన్నిస్)

ధ్యాన్‌చంద్ జీవితకాల సాఫల్య పురస్కారం

- క్రీడల్లో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుల్లో ధ్యాన్‌చంద్ అవార్డు అత్యుత్తమమైంది. ధ్యాన్‌చంద్ అవార్డును 2002లో భారత మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ఈ అవార్డుల కింద రూ.10 లక్షల నగదు, జ్ఞాపిక, వేడుక దుస్తులు, ప్రశంసా పత్రం అందజేస్తారు. 2002లో తొలిసారి అపర్ణా ఘోష్ (బాస్కెట్‌బాల్), అశోక్ దివాన్ (హాకీ), సాహురాజ్ బిర్జాదార్ (బాక్సింగ్) అందుకున్నారు.

ధ్యాన్‌చంద్ జీవితకాల సాఫల్య పురస్కారం- 2023

1) మంజూష కన్వర్ (బ్యాడ్మింటన్)
2) వినీత్ కుమార్ శర్మ (హాకీ)
3) కవిత సెల్వరాజ్ (కబడ్డీ)

మౌలానా అబుల్ కలాం ఆజాద్

- ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లలో మొత్తం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విశ్వవిద్యాలయానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ట్రోఫీ ఇస్తారు.
- గురునానక్ దేవ్ యూనివర్సిటీ ఓవరాల్ విజేత (అమృత్‌సర్)
- లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ మొదటి రన్నరప్ (పంజాబ్)
- కురుక్షేత్ర యూనివర్సిటీ రెండో రన్నరప్ (కురుక్షేత్ర)

అర్జున అవార్డు

- క్రీడల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు తగిన గర్తింపు ఇవ్వడానికి 1961లో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిత్వ శాఖ దీన్ని ఏర్పాటు చేసింది. ఈ అవార్డు కింద రూ.15 లక్షల నగదు, ప్రశంసా పత్రం అందజేస్తారు.

2023 అర్జున గ్రహీతలు

1) ఓజాస్ ప్రవీణ్ దేవ్‌టాలే (ఆర్చరీ)
2) అదితి గోపీచంద్ స్వామి (ఆర్చరీ)
3) మురళీ శ్రీకర్ (అథ్లెటిక్స్)
4) పారుల్ చౌదరి (అథ్లెటిక్స్)
5) మహ్మద్ హుసాముద్దీన్ (బాక్సింగ్)
6) వైశాలి (చెస్)
7) మహ్మద్ షమీ (క్రికెట్)
8) అనూష్ అగర్వాల్ (ఈక్వెస్ట్రియన్)
9) దివ్యకృతి సింగ్ (ఈక్వెస్ట్రియన్ డ్రెసెజ్)
10) దీక్ష దాగర్ (గోల్ఫ్)
11) క్రిషన్ బహదూర్ పాఠక్ (హాకీ)
12) సుశీల చాను (హాకీ)
13) పవన్‌కుమార్ (కబడ్డీ)
14) రీతు నేగి (కబడ్డీ)
15) నస్రీన్ (ఖోఖో)
16) పింకీ (లాన్‌బౌల్స్)
17) ఐశ్వరి ప్రతాప్ సింగ్ తోమర్ (షూటింగ్)
18) ఈషా సింగ్ (షూటింగ్)
19) హరిందర్ పాల్ సింగ్ సంధు (స్క్వాష్)
20) ఐహిక ముఖర్జీ (టేబుల్ టెన్నిస్)
21) సునీల్ కుమార్ (రెజ్లింగ్)
22) అంతిమ్ (రెజ్లింగ్)
23) నొరెం రోషిబినా దేవి (వుషు)
24) శీతల్ దేవి (పారా ఆర్చరీ)
25) ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి (అంధుల క్రికెట్)
26) ప్రాచీ యాదవ్ (పారా కనోయింగ్)

- **హుసాముద్దీన్:** నిజామాబాద్ జిల్లాకు చెందిన 29 ఏండ్ల హుసాముద్దీన్ గతేడాది తాష్కెంట్‌లో జరిగిన ప్రపంచ చాంపియన్‌లో కాంస్యం గెలిచాడు. ఇండియన్ ఆర్మీలో సుబేదారుగా విధులు నిర్వర్తిస్తున్న హుసాముద్దీన్ 2018లో ఇండియా ఇంటర్నేషనల్ ఓపెన్ టోర్నీలో కాంస్య పతకం, 2022 చాంపియన్‌షిప్‌లో, 2018,

2022లో బర్మింగ్‌హామ్‌లో కామన్వెల్త్ గేమ్‌లో కాంస్య పతకాలు గెలుచుకున్నాడు.

- **ఈషా సింగ్:** హైదరాబాద్‌కు చెందిన 18 ఏండ్ల పిస్టల్ షూటర్ ఈషాసింగ్‌కు గతేడాదిలో అజర్‌బైజాన్‌లో జరిగిన ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో 10 మీటర్ల ఎయిర్‌పిస్టల్ మిక్స్‌డ్ విభాగంలో, 25 మీటర్ల పిస్టల్ టీం ఈవెంట్‌లో స్వర్ణ పతకం, హాంగ్జౌ ఆసియా క్రీడల్లో ఒక స్వర్ణం, మూడు రజతాలు, 2022లో జరిగిన ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్‌లో మూడు స్వర్ణాలు, ఒక కాంస్యం లభించాయి.
- **ఇల్లూరి అజయ్‌కుమార్ రెడ్డి:** ఏపీలోని గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన అజయ్ కుమార్ రెడ్డి 2010 నుంచి భారత్ అంధుల క్రికెట్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. 2016 టీం ఇండియాకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈయన సారథ్యంలో భారత జట్టు 2017 టీ20 వరల్డ్ కప్, 2018 వన్డే వరల్డ్ కప్, 2022 టీ20 వరల్డ్ కప్‌లను గెలిచింది.
- **మహ్మద్ షమీ:** ప్రపంచకప్ క్రికెట్-2023లో భారత జట్టును ఫైనల్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. వరల్డ్ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు.
- ప్రపంచకప్ క్రికెట్‌లో ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా గాయంతో దూరమైన నేపథ్యంలో తుది జట్టులో స్థానం సంపాదించాడు. కివీస్‌తో కీలక మ్యాచ్‌లో ఐదు వికెట్లు పడగొట్టాడు. షమీ ఇప్పటి వరకు 64 టెస్టుల్లో 229 వికెట్లు పడగొట్టాడు. 101 వన్డేల్లో 195 వికెట్లు, 23 టీ20ల్లో 24 వికెట్లు చేజిక్కించుకున్నాడు.

ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీతలు

సంవత్సరం	పేరు	విభాగం	జన్మస్థలం
1) 1991-92	విశ్వనాథన్ ఆనంద్	చెస్	తమిళనాడు
2) 1992-93	గీత్‌సేథీ	బిలియర్డ్స్	ఢిల్లీ
3) 1993-94	హోమీ మోతీవాలా	యాటింగ్ (టీం ఈవెంట్)	ఉత్తరప్రదేశ్
4) 1993-94	గర్గ్ పుష్పేంద్ర కుమార్	యాటింగ్ (టీం ఈవెంట్)	ఉత్తరప్రదేశ్
5) 1994-95	కరణం మల్లీశ్వరీ	వెయిట్‌లిఫ్టింగ్	ఆంధ్రప్రదేశ్
6) 1995-96	కుంజారాణి దేవి	వెయిట్‌లిఫ్టింగ్	మణిపూర్
7) 1996-97	లియాండర్ పేస్	టెన్నిస్	పశ్చిమ బెంగాల్
8) 1997-98	సచిన్ టెండూల్కర్	క్రికెట్	మహారాష్ట్ర
9) 1998-99	జ్యోతిర్మయి సిక్దర్	అథ్లెటిక్స్	పశ్చిమ బెంగాల్
10) 1999-2000	ధన్‌రాజ్ పిళ్లై	హాకీ	మహారాష్ట్ర
11) 2000-01	పుల్లెల గోపీచంద్	బ్యాడ్మింటన్	ఆంధ్రప్రదేశ్
12) 2001	అభినవ్ బింద్రా	షూటింగ్	ఉత్తరాఖండ్
13) 2002	అంజలి భగవత్	షూటింగ్	మహారాష్ట్ర
14) 2002	బీనామోల్	అథ్లెటిక్స్	కేరళ
15) 2003	అంజు బాబి జార్జ్	అథ్లెటిక్స్	కేరళ
16) 2004	రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్	షూటింగ్	రాజస్థాన్
17) 2005	పంకజ్ అద్వానీ	బిలియర్డ్స్, స్నూకర్	మహారాష్ట్ర
18) 2006	మానవ్ జీత్ సింగ్ సంధు	షూటింగ్	పంజాబ్
19) 2007	మహేంద్రసింగ్ ధోని	క్రికెట్	బీహార్
2008	ప్రకటించలేదు		
20) 2009	మేరీకోమ్	బాక్సింగ్	మణిపూర్
21) 2009	విజయేంద్ర సింగ్	బాక్సింగ్	హర్యానా
22) 2009	సుశీల్ కుమార్	రెజ్లింగ్	ఢిల్లీ
23) 2010	సైనా నెహ్వాల్	బ్యాడ్మింటన్	హర్యానా
24) 2011	గగన్ నారంగ్	షూటింగ్	తమిళనాడు
25) 2012	యోగేశ్వర్ దత్	రెజ్లింగ్	హర్యానా
26) 2012	విజయ్‌కుమార్	షూటింగ్	హిమాచల్ ప్రదేశ్
27) 2013	రోంజన్ సోధి	షూటింగ్	పంజాబ్
2014	ప్రకటించలేదు		
28) 2015	సానియామీర్జా	టెన్నిస్	మహారాష్ట్ర
29) 2016	పీవీ సింధు	బ్యాడ్మింటన్	తెలంగాణ
30) 2016	సాక్షిమాలిక్	రెజ్లింగ్	హర్యానా
31) 2016	దీపాకర్మాకర్	జిమ్నాస్టిక్	త్రిపుర
32) 2016	జీతూరాయ్	షూటింగ్	నేపాల్
33) 2017	దేవేంద్ర ఝాజరియా	పారాలింపిక్స్	తమిళనాడు
34) 2017	సర్దార్ సింగ్	హాకీ	హర్యానా
35) 2018	ఎస్ మీరాబాయి చాను	వెయిట్‌లిఫ్టింగ్	మణిపూర్
36) 2018	విరాట్ కోహ్లీ	క్రికెట్	ఢిల్లీ
37) 2019	బజరంగ్ పునియా	రెజ్లింగ్	హర్యానా
38) 2019	దీపా మాలిక్	పారాలింపిక్స్	హర్యానా
39) 2020	రోహిత్ శర్మ	క్రికెట్	మహారాష్ట్ర
40) 2020	వినేశ్ పోగాట్	రెజ్లింగ్	ఢిల్లీ
41) 2020	రాణి రాంపాల్	హాకీ	హర్యానా
42) 2020	మనికాబాత్రా	టేబుల్ టెన్నిస్	ఢిల్లీ
43) 2020	తంగవేలు మరియప్పన్	హైజంప్	తమిళనాడు
44) 2021	నీరజ్ చోప్రా	అథ్లెటిక్స్	హర్యానా
45) 2021	రవి కుమార దహియా	ఫ్రీస్టైల్ రెజ్లింగ్	హర్యానా
46) 2021	లవ్లీనా బోర్గోహెయిన్	బాక్సర్	అసోం
47) 2021	పీ రవీంద్రన్ శ్రీజేష్	హాకీ	కేరళ
48) 2021	అవని లేఖరా	పారాలింపిక్స్ షూటింగ్	రాజస్థాన్
49) 2021	సుమిత్ అంటిల్	పారా అథ్లెటిక్స్	హర్యానా
50) 2021	ప్రమోద్ భగత్	పారా బ్యాడ్మింటన్	బీహార్
51) 2021	కృష్ణ నాగర్	పారా బ్యాడ్మింటన్	రాజస్థాన్
52) 2021	మనీష్ నర్వాల్	పారా లింపిక్స్ షూటింగ్	హర్యానా
53) 2021	మిథాలి రాజ్	క్రికెట్	రాజస్థాన్
54) 2021	సునీల్ ఛెత్రి	ఫుట్‌బాల్	తెలంగాణ
55) 2021	మన్‌ప్రీత్ సింగ్	హాకీ	పంజాబ్
56) 2022	శరత్ కమల్	టేబుల్ టెన్నిస్	తమిళనాడు
57) 2023	చిరాగ్ చంద్రశేఖర్ శెట్టి	బ్యాడ్మింటన్	మహారాష్ట్ర
58) 2023	రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్	బ్యాడ్మింటన్	ఆంధ్రప్రదేశ్

అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్,
శ్రీసాయి కోచింగ్ సెంటర్,
కోదాడ,
9948750605